చేపూర్‌లో వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ గ్రామంలో వివాదాస్పదంగా మారిన శ్మశాన వాటిక స్థలాన్ని సోమవారం ఏసీపీ బస్వా రెడ్డి ,స్టేషన్ హౌస్ ఆఫీసర్ రవికుమార్ పోలీస్ శాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి స్మశాన వాటిక గురించి పోరాడుతున్నామని అన్నారు. విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్టు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

1

నిజామాబాద్-కామారెడ్డి

మంగళవారం | జులై 16, 2024 | www.navatelangana.com

పంచాయతీరాజ్ శాఖ నుంచి నలుగురు సీనియర్ అసిస్టెంట్ల బదిలీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయం నుండి నలుగురు సీనియర్ అసిస్టెంట్లు బదిలీ అయ్యారు. బదిలీ ఉత్తర్వులు సోమవారం ఇంజనీర్ ఇన్ చీఫ్ గారి ఆద్వర్యం లో కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో బి శ్రీనివాస్ పిఆర్ సబ్ డివిజన్ నిజామాబాద్‌కు, లింగగౌడ్ సబ్ డివిజన్ నుండి ధర్పల్లి, ఎం సురేఖ భీమ్గల్ సబ్ డివిజన్ కు, డి రామారావు నిజామాబాద్ కు బదిలీ అయ్యారు. వీరు 21 తేదీన ఆయా ప్రాంతాల్లో విధులకు హాజరుకానున్నారు.

కదంతొక్కిన అంగన్‌వాడీలు



ఆర్మూర్‌లో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, అంగన్‌వాడీలు

- సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడి
- రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెంచి, జీవో 10ని రద్దు చేయాలి
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్
- అసెంబ్లీలో లేవనెత్తుతాం : పలువురి ఎమ్మెల్యేల హామీ
- 19న చలో డైరెక్టర్ ముట్టడికి సీఐటీయూ పిలుపు



నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ఇంటి ఎదుట బైటాయించిన అంగన్‌వాడీలు.. మాట్లాడుతున్న ధన్‌పాల్

నవతెలంగాణ-విలేకరులు

రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, జీవో నెం. 10ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు కదం తొక్కారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యే ఇండ్లను ముట్టడించారు. ఇంటి ఎదుట బైటాయించి నినాదాలు చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులను 65 సంవత్సరాల పూర్తయిన వారికి అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తూ ఇంటికి పంపుతూ ఇచ్చిన జీవో 10ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు పిల్లలు కిషోర్ బాలికల పోషకాహార లోపాన్ని తగ్గించడంలో, 0-6 సంవత్సరాల పిల్లల సమగ్ర అభివృద్ధి సాధించడంలో అంగన్వాడీలు కీలక పాత్ర పోషిస్తున్నారని, గత ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో 24 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. అంగన్వాడీ టీచర్స్ ను మూడవ తరగతి, హెల్పర్స్ ను నాలుగో తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని, పెండింగ్ లో ఉన్న రెగ్యులరైజేషన్, 45వ ఐఎల్‌సి సిఫార్సులను అమలు చేయాలన్నారు. కనీసం వేతనం నెలకు రూ.26 వేలు, పెన్షన్ నెలకు రూ. 10వేలు, పిఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, స్కీం వర్కర్లు అందరికీ వెంటనే పే కమిషన్ ఏర్పాటు చేయాలని, గ్రాట్యూటీ పై సుప్రీంకోర్టు ఆదేశాలను వెంటనే అమలు చేయాలన్నారు. జీవో నెంబర్ 10ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9 మంది ఎమ్మెల్యేల ఇంటి ఎదుట బైటాయించి నినాదాలు చేశారు. కాగా అంగన్‌వాడీల సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తుతామని పలువురు ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు.

కంఠేశ్వర్ : నిజామాబాద్ నగరంలోని గాంధీచౌక్ నుండి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఇంటి వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం ఇంటి ముందు ధర్నా నిర్వహించారు. నినాదాలతో ప్రాంగణం హోరెత్తింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి పి స్వర్ణ మాట్లాడారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు రాష్ట్రంలో 24 రోజులు నిరువధిక సమ్మె చేసిన సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ పెంచుతామని, పెన్షన్ విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ



ఇచ్చినట్టు గుర్తు చేశారు. గత ప్రభుత్వం జీవో 10 ఇచ్చి తక్కువ బెనిఫిట్ తో బలవంతంగా రిటైర్మెంట్ చేస్తుంటే వ్యతిరేకించిన కాంగ్రెస్ నాయకులు.. ప్రస్తుతం ఏకపక్షంగా టీచర్ల, హెల్పర్ల మనోభావాలను దెబ్బతీసే విధంగా జీవో 10ని అమలు చేయాలని సర్క్యులర్ జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఈ జీవో అమలు చేయడం వలన రాష్ట్రవ్యాప్తంగా పదివేల మంది అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తక్కువ బెనిఫిట్ ఇచ్చి అన్యాయంగా తొలగించడానికి వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యల పైన జూలై 24 నుండి జరుగుతున్న అసెంబ్లీలో తాను లేవనెత్తుతాను హామీ ఇచ్చారు. అవసరమైతే అసెంబ్లీ ముందు ధర్నా చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు నాయకులు సూర్య కళ, రాజ్యలక్ష్మి, సరిత, జరిన ,లలిత, సునీత, సునంద, లక్ష్మీ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

హామీ ఇచ్చి విస్మరించడం తగదు

బోధన్/నిజామాబాద్ రూరల్ : నిజామాబాద్ నగరంలోని బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి క్యాంప్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు ధర్నా చేపట్టారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులను నిర్లక్ష్యం చేయడం మూలంగా సెప్టెంబర్ నెలలో 24 రోజుల పాటు సమ్మె నిర్వహించినట్టు గుర్తుచేశారు. ఆ సందర్భంగా ఆయా నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్ రెడ్డితో సహా అంగన్‌వాడీ శిబిరాలకు హాజరై వారి న్యాయమైన డిమాండ్‌లు నెరవేర్చుతామని హామీ ఇచ్చినట్టు గుర్తు చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల మద్దతుతో అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను పట్టించుకోకపోడం సరికాదని, కనీసం గత ప్రభుత్వం ఇచ్చిన హామీని రిటైర్ అయ్యే అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు ఆయాకు లక్ష రూపాయలు ఇవ్వటంతో పాటు పెన్షన్స్ సౌకర్యాన్ని కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అంగన్వాడి ఉద్యోగులకు 18 వేతనం చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని నెలనెలా 5వ తేదీ లోపు వేతనాలు ఇవ్వాలని మెనూ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ఈనెల 19న డైరెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీ ఉద్యోగులు ధర్నాకు కలిసి వస్తుందని తెలిపారు. అనంతరం సుదర్శన్ రెడ్డి గారి సహాయకుడు సృజన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శంకర్ గౌడ్, నూర్జహాన్ అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వర్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మంగాదేవి సహాయ కార్యదర్శి లావణ్య జిల్లా నాయకులు సురేఖ, ఎలిజబెత్, విక్టోరియా, విజయ, లతోపాటు ఆయా మండలాల అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : బాల్కొండ ఎమ్మెల్యే వేముల

కమ్మర్‌పల్లి/భీంగల్ : వేల్పూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఇంటి ముందు ఐసిడిఎస్ భీంగల్ ప్రాజెక్టు పరిధిలోని ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్ వాడీలకు ఇచ్చిన హామీలు అమలయ్యేలా ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లాలని కోరుతూ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కైరి దేవగంగు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు వేతనాలు పెంచి, పదవి విరమణ ప్రయోజనాలు కల్పించాలన్నారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో యూనియన్ భీంగల్ ప్రాజెక్టు పరిధిలోని మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

వర్షాన్ని సైతం లెక్కచేయకుండా..

జుక్కల్ : జుక్కల్ మండల కేంద్రంలోని ఎమ్మెలే క్యాపు కార్యాలయం ఎదుట సీఐటీయూ జిల్లా నాయకులు సురేష్ గొండ ఆధ్వర్యంలో పెద్దఎత్తున అంగన్‌వాడీలు ధర్నా చేపట్టారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు తమ డిమాండ్‌లు నెరవేర్చాలని బైటాయించి నినాదాలు చేశారు. జుక్కల్ ఎస్సై సత్యనారాయణ, పోలీసులు ఇతర పీఎస్ ల సిబ్బందితో కలిసి భారీ బందోబస్తు నిర్వహించారు. కార్యకర్తలు ఒక్కసారిగా దూసుకొని రావడంతో గేటు వద్ద పోలీసులకు సీఐఈయూ నాయకులకు, అంగన్‌వాడీలకు వాగ్వాదం చోటుచేసుకుంది. ఒకరికొకరు తోసుకోవడంతో కొంత ఉద్రిక్తగా కొనసాగింది. జుక్కల్ మండలంలోని ఎమ్మెలే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెలే అందుబాటులో లేకపోవడంతో బిచ్కుంద మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాయకుడు శెట్కార్ మల్లికార్జున్ అప్పా వచ్చి అంగన్ వాడిల వినతిపత్రం తీసుకున్నారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కార్యక్రమంలో సిబటీయూ జిల్లా నాయకుడు సురేష్ గొండ, ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్, వివిధ మండలాల అంగన్‌వాడీలు, హెల్పర్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ(నసురుల్లాబాద్) : అంగన్‌వాడీలకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ నాయకులు ఖలీల్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇంటి ఎదుట ధర్నా చేపట్టారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా వచ్చి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలంటూ ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించేందుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ప్రాజెక్టు అధ్యక్షులు మహాదేవి, శివగంగా, రేణుక, సోనీ, విజయ, తదితరులు పాల్గొన్నారు.

మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ అమలు చేయాలి

ఎల్లారెడ్డి : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అంగన్‌వాడీల కోసం మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని కోరుతూ సోమవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు ధర్నా చేపట్టారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబాకి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దేవ కర్ణ, సునీత, వెంకటలక్ష్మి, అనిత, రాజ్యలక్ష్మి, విజయ, పద్మ, మీనా తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి : కామారెడ్డిలో ఎమ్మెల్యే కటిపల్లి వెంకట రమణారెడ్డి క్యాంప్ ఆఫీస్ ముందు అంగన్వాడీ టీచర్లు ఆయాలు నిర్వహించారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని 24 రోజుల సమ్మె కాలంలో వేతనాలు వెంటనే చెల్లించాలని వేతనాలు ప్రతినెల 5వ తేదీలోపు చెల్లించాలని, రెండవ పిఆర్సి ప్రకారం ఐదు శాతం ఐఆర్ వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కల్పన, జిల్లా ప్రధాన కార్యదర్శి బాబాయ్, ఉపాధ్యక్షురాలు బట్టు లక్ష్మి, అనసూయ, దేవకరణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ : ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకటేష్, సిఐటియు డివిజన్ కన్వీనర్ కుతాడి ఎల్లయ్య మాట్లాడారు. ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26,000, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని, హెల్పర్లకు పాత పద్ధతిలో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, జీవో నెంబర్ 10ని రద్దుచేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రెండు లక్షలు ,హెల్పర్లకు లక్ష పెంచి పెన్షన్, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో జారీ చేయాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ వర్కర్ యూనియన్ అధ్యక్షురాలు చంద్రకళ, సునంద, జగదాంబ, లక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.



వేల్పూర్‌లో వేముల ప్రశాంత్ ఇంటి ఎదుట..



జుక్కల్‌లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట బైటాయింపు



ఎల్లారెడ్డిలో వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు



బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఇంటి ఎదుట..



అంగన్‌వాడీల సమస్యలు వింటున్న బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి



కామారెడ్డిలో ఎమ్మెల్యే ఇంటి ఎదుట నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు

పెండింగ్ డీఏ చెల్లించాలి

- నగదు రహితవైద్యం అందుబాటులోకి తీసుకురావాలి : పెన్షనర్‌ల డిమాండ్



ధర్నా చౌక్‌లో బైటాయించి నినాదాలు చేస్తున్న రిటైర్డ్ ఎంప్లాయీస్

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించ డానికి ప్రభుత్వం చొరవ చూపాలని, 40 సంవత్సరాల పాటు ప్రభుత్వానికి ప్రజలకి సేవలందించి జీవిత చరమాంకంలోనున్న పెన్షనర్ల పట్ల నిర్లక్ష్యం వహించటం ప్రభుత్వానికి తగదని రిటైర్డ్ డిఆర్ఓ మహేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో నిజామాబాద్ పాత కలెక్టరేట్ ఎదుట ధర్నా చౌక్ లో జరిగిన ధర్నా శిబిరాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ప్రారంభించారు. రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీలను ధరించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.

పెన్షనర్ల జేఏసీ నాయకులు ఎల్ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్ రావు మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పలుసార్లు ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించుకున్నా ఫలితం రానీ కారణంగా విసిగి వేసారి రాష్ట్రవ్యాప్తంగా ఈ ధర్నా కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. నాలుగు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని, నగదు రహిత వైద్యం ఎండమావిగా మారిందనీ, ఆయన అన్నారు.

డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు శాంతన్ మాట్లాడుతూ.. అధికారంలో కొచ్చి ఎనిమిది నెలలైనా రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి ముందుకు రాకపోవటం శోచనీయమని ఆయన అన్నారు. 398 రూపాయలు వేతనంపై పని చేసిన స్పెషల్ టీచర్లకు అదనపు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని ఎన్నో రోజులుగా పోరాటం చేస్తున్నామని, తక్షణమే సమస్యను పరిష్కరించాలని జేఏసీ నాయకులు ముత్తారం నరసింహస్వామి డిమాండ్ చేశారు. మార్కెటింగ్ శాఖలో రిటైర్ అయిన ఉద్యోగులకు నెల నెల పెన్షన్ అందటం లేదని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీముకు నోచుకోలేదని మార్కెటింగ్ నాయకులు రాజేందర్ అన్నారు. ధర్నా అనంతరం జేఏసీ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల నాయకులు ఆర్మూర్ బాబాగౌడ్, బోధన్ కృష్ణారావు, సిర్ప హనుమాన్లు, లావు వీరయ్య, హమీద్, ఈవిల్ నారాయణ, లైబ్రరీ గంగారాం, స్వరూప రాణి, శాంతాబాయి, సుదర్శన్ రావు, ప్రసాద్‌రావు, భోజరావు, లక్ష్మీనారాయణ, పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఫిర్యాదులకు ప్రాధాన్యతనివ్వాలి





నిజామాబాద్, కామారెడ్డిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్‌లు, అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/కామారెడ్డి

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 91 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరందు, డీఆర్డీఓ సాయగౌడ్, డీపీఓ చక్రవర్తుల తరుణ్, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరిం చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

కామారెడ్డి : ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. వివిధ మండలాలల నుంచి వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల ద్వారా స్వీకరించారు. ప్రధానంగా విద్య, వైద్య, బిసి,గిరిజన సంక్షేమం, విద్యుత్, పంచాయతీ, పింఛన్లు, ఆపద్బాంధు, మున్సిపాలిటీ, ధరణి, మైన్స్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితర అంశాలకు సంబంధించి 127 ఫిర్యాదులు అందాయి. అట్టి ఫిర్యాదులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణితో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ క్షుణ్ణంగా పరిశించి పరిష్కరింపదగినవి వెంటనే పరిశీలించాలని, లేని వాటికి తగు ప్రత్యామ్నాయ మార్గం ఫిర్యాధిదారునికి తెలపాలన్నారు. ప్రజావాణికి రెవెన్యూ శాఖకు 74, మున్సిపల్‌కు 10, డిఆర్డిఓకు 8, ఉపాధి శాఖ కార్యాలయానికి 6,, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి 6, కలెక్టరేట్ కు 5, జిల్లా పోలీస్ కార్యాలయానికి 5, కొలత రికార్డు కార్యాలయానికి 5, మైండ్స్ విభాగానికి 1, విద్యుత్ శాఖకు 2, ఎక్సైజ్ శాఖకు 2, హౌసింగ్ సొసైటీకి 1, మున్సిపాల్‌కు 10 ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కార్యాలయానికి 1 చొప్పున ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ చందర్, డిపిఓ శ్రీనివాసరావు, సిపిఓ రాజారాం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం | జులై 16, 2024 | www.navatelangana.com

ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని దుబ్బాక ప్రభుత్వ పాఠశాలలో సోమవారం మాజీ ఉపసర్పంచ్ పిప్పెర ప్రతాప్ గౌడ్ చేతులమీదుగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సీఎంసీ చైర్మెన్ సౌజన్య మాజీ ఎంపిటిసి పెండ గంగాధర్, గ్రామాభివృది అధ్యక్షుడు కోతి శేఖర్ రెడ్డి, సభ్యులు మహిపాల్, విఓ కవిత పాల్గొన్నారు.


విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న మాజీ ఉపసర్పంచ్

ఆర్డీవోకు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్‌ను సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి దత్తాద్రిగౌడ్ జిల్లా కార్యదర్శి ప్రసాద్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆర్డీవోను మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి బి.దత్తాద్రి గౌడ్, నిజామాబాద్ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ..ఆర్డీవో పరిధిలో ఉన్నటువంటి రెవిన్యూ సమస్యలు , ధరణి, ప్రజలకు ఉన్న సమస్యలపై చర్చించడం జరిగింది. ప్రజలకు అందుబాటులో ఉంటున్నందుకు అభినందించారు.


ఆర్డోవోను సన్మానిస్తున్న పలువురు

నేషనల్ లెవెల్ టైక్వాండో ఛాంపియన్షిప్‌లో సత్తా చాటిన జ్ఞానోదయ పాఠశాల విద్యార్థి


టైక్వాండోలో సత్తాచాటిన విద్యార్థి

నవతెలంగాణ-మోపాల్

వెట్రస్ ఇండియా స్పోర్ట్స్ వింగ్ తెలంగాణ చాప్టర్ వాళ్ల హైదరాబాద్ లో నిర్వహించిన నేషనల్ టైక్వాండో ఛాంపియన్షిప్‌లో మోపాల్ మండలంలోని మంచిప్ప గ్రామంలోగల జ్ఞానోదయ పాఠశాల విద్యార్థి కేతావత్ రాణా ప్రతాప్ బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా మాస్టర్ నరహరి నాయక్ మాట్లాడుతూ కేతావత్ రాణా ప్రతాప్ 30 సెకన్స్‌లో నాకౌట్ చేసి అద్భుతమైన ప్రదర్శన చేయడం సంతోషాన్ని కలిగించిందని ఆయన వివరించారు. పాఠశాల కరస్పాండెంట్ దేవ శంకర్ మాట్లాడుతూ ఇకముందు కూడా విద్యార్థులకు మాస్టర్ నరహరి నాయక్ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వారి ప్రతిభను వెలికి తీస్తామని తెలిపారు.

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ



క్రీడాకారులను అభినందిస్తున్న పలువురు

నవతెలంగాణ-మోపాల్

రాష్ట్రస్థాయి అండర్-23 కుస్తీ పోటీల్లో నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు నేహా, సిగ్రా, సురేందర్ అమర్ సింగ్, సోఫియా, శ్రీకాంత్, శివాని ఉత్తమ ప్రతిభ కనబరిచి రెండు గోల్డ్, రెండు సిల్వర్, మూడు బ్రాండ్ మెడల్స్ సాధించడం జరిగింది. ఈ టీంకు కోచ్‌గా మేనేజర్‌గా దేవేందర్ వ్యవహరించారు. వీరిని నిజామాబాద్ జిల్లా రెజిలింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భక్తవత్సలం, ప్రధాన కార్యదర్శి దేవేందర్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన జిల్లా క్రీడాకారులు పాల్గొని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మన జిల్లాకి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు.

చెరువును భూకబ్జాదారుల నుంచి కాపాడండి

- తహసీల్దార్ వీడిసి సభ్యుల వినతి

నవతెలంగాణ-బాల్కొండ

గ్రామానికి చెందిన పెద్ద చెరువు భూభాగాన్ని ఆక్రమించారని భూ కబ్జాదారుల నుండి చెరువును కాపాడాలని సోమవారం గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తహశీల్దార్ అడ్డు శ్రీధర్‌కు వినతి పత్రం అంద జేశారు. ఇంతకు ముందు చెరువును సర్వే చేయించినప్పుడు హద్దులు ఏర్పాటు చెయ్యలేదని, జాప్యం చేయకుండా సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేసి చెరువు భూభాగాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పిప్పెర అశోక్, ఉపాధ్యక్షుడు అర్కరి గంగాధర్, సంజీవ్ గౌడ్, తోట గంగాధర్, ఆకుల బాజన్న తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న వీడిసి సభ్యులు

లక్షతోపాటు తులం బంగారాన్ని అందించాలి

- కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పంపిణీలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-భీంగల్

మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని మాజి మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బంజారా భవన్ లో ఏర్పాటు చేసిన మండలానికి చెందిన 136 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొన్నటి ఎన్నికల ప్రచారంలో పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు కానీ హామీలు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌లకు లక్షతోపాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తోందని, తులం బంగారంను మాత్రం అందించలేక పోతుందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీ మేరకు పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కష్టం కాకూడదని, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాన్ని ప్రారంభించిందన్నారు. పది ఏండ్లుగా పెళ్ళైన ఆడబిడ్డకు ఆర్థిక సహాయం చేసారని గుర్తుకు చేశారు. ఈ ప్రభుత్వం ఇచ్చిన కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు డిప్యూటీ తహసీల్దార్ మధు, ఆర్ఐ ధనుంజయ్ తదితరులు


చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజా పాలన సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రంలోని నగరపాలక సంస్థ జోన్-4 లో గల కంఠేశ్వర్ వాటర్ ట్యాంక్ వద్ద కొనసాగుతున్న ప్రజా పాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం తనిఖీ చేశారు. ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించిన విషయం విదితమే. అయితే పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాలు పొందలేకపోతున్న అర్హులైన వారికి లబ్ధి చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపాలన సేవా కేంద్రాలను కొనసాగిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ సేవా కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తులు పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు. దరఖాస్తుదారులతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్నచిన్న లోపాలను సవరించి, పరిష్కారానికి ఆస్కారం ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. సాంకేతిక సమస్యలతో కూడిన దరఖాస్తుల సమగ్ర వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. అర్జీదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ వారి సమస్యలపై సానుకూలంగా స్పందించాలన్నారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తీక్ తదితరులు ఉన్నారు.


తనిఖీ చేస్తున్న కలెక్టర్

జోరందుకున్న వారి నాట్లు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని తానాకుర్ధి గ్రామంతో పాటు వివిధ గ్రామాలలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి వరి నాట్లు ప్రారంభమయ్యాయి. గత 15 రోజుల నుండి మండలంలోని రైతులందరూ ఆకాశం వైపు చూస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి కురిసిన వర్షంతో పక్షం రోజుల నుండి వేచి చూస్తున్న రైతుల కళ్ళల్లో ఆనందం నిండింది. వరి నాట్లు జోరు అందుకున్నాయి. ముఖ్యంగా మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వచ్చిన కూలీలు పనిలేక తిరుగు ప్రయాణం అయ్యే సమయంలో వర్షం కురవటంతో వారికి మరి కొన్ని రోజులు ఉపాధి దొరికింది.


వారి నాట్లు వేస్తున్న కూలీలు

గ్యారంటీలు, డిక్లరేషన్లు,
హామీలు అమలు చేసే వరకు విడిచిపెట్టం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి
- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం నగరంలో శ్రావ్య గార్డెన్ లో దినేష్ కులాచారి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీ ధర్మపురి అరవింద్, నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరై మాట్లాడారు. నిజామాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ఈ విజయం దక్కుతుందని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచినం, ఎంపీగా గెలిచినం రేపు జరగబోయే స్థానిక ఎన్నికలు కూడా గెలిస్తేనే బిజెపి పాలన అంటే ఎలా ఉంటుందో ప్రజలకు తెలుస్తుందని అన్నారు. బిజెపి దమ్ము ఏంటో ఈ ముఖ్యమంత్రి రేవంత్ కి తెలిసొస్తదని అన్నారు. గ్రామాలల్లో వార్డ్ మెంబెర్ దగ్గర నుండి, నగరంలో మేయర్ వరకు అన్నింటిని మనమే గెలవాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీలో బిజెపి, బీఆర్ఎస్ ఒకటి అనే దుష్ప్రచారం చేసి ఆరు గ్యారంటీలతో, ఐదు డిక్లరేషన్లతో 420 హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని తెలిపారు. రేవంత్ 100 రోజుల్లో ఇచ్చిన గ్యారంటీలు అమలు చేస్తానని 200 రోజులు గడుస్తున్న హామీలు నెరవేర్చకుండా దేవుళ్ళపైన ఓట్లు పెడుతు కాలయాపన చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ రేవంత్ సర్కార్ రైతు డెక్లరేషన్ ప్రకటించి రైతన్నలను నిండా ముంచిందని అన్నారు. రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి 15వేలు, రైతు కూలీలకు 12వేలు, వరి పంటకు బోనస్ 500, రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, సోనియా జన్మదినం డిసెంబర్ 9న 2లక్షల రుణమాఫీ అని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కొత్త స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్ 23 శాతం నుండి 42 శాతంకి పెంచుతామన్న హామీని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గాలకి ఇచ్చింది గాడిద గుడ్డని, అసెంబ్లీలో ప్రశ్నిస్తాం.. నిలదీస్తాం.. కొట్లాడుతాం అని అన్నారు. గ్యారంటీలు, డిక్లరేషన్లు హామీలు అమలు చేసే వరకు విడిచిపెట్టం అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు,
హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

- కెవిపిఎస్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నందిపేట్ మండలం తల్వేద గ్రామంలో దళితునిపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు, హత్యాయత్నం కేసును నమోదు చేయాలని కెవిపిఎస్ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండగంగాధర్ డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు, ఆర్డీవో, ఎమ్మార్వో బాధిత కుటుంబానికి వారి భూమిని ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం తల్వేద గ్రామానికి చెందిన దళితుడైన మాదిగ పెద్ద పెద్దన్న పొలం నుండి దారి తీయాలని తొమ్మిది గజాలు కొన్నారని, ఆ స్థలంలో కాకుండా బొమ్మన పెద్దన్న పొలం నుండి దారి తీశారని తెలిపారు. అక్కడి రైతులను పురమాయించి రాత్రికి రాత్రి దారి పోశారని అన్నారు. అంతేకాకుండా సాయి రెడ్డి పెద్దన్న బోరులో రాళ్ల వేసి ఇక్కడి నుండి వెళ్లిపోవాలని, అమ్ముకొని పోవాలని, మిగతా బీసీ కులస్తులను కలుపుకొని దారి తీశారన్నారు. ఈ విషయం తెలిసిన బొమ్మన పెద్దన్న నిలదీయగా జులై 5న నందిపేట్‌కి ఎస్ఐకి ఫిర్యాదు చేయగా పోలీసులు దానిని నిర్లక్ష్యం వహించారని తెలిపారు. జులై 10న మాట్లాడుకుందాం అని పిలిపించి అక్కడ పొలంలోనే కులం పేరుతో దూషిస్తూ ఇది ప్రభుత్వ భూమి అని చెబుతూ కర్రలతో దాడి చేశారన్నారు. ఆయన పక్క బొక్కలు విరిగేదాకా కొట్టి నడుము విరగొట్టి చనిపోయాడని భావించి వెళ్ళిపోయారని తెలిపారు. ఇప్పుడు ఆయన నిమ్స్ ఆస్పత్రిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని అన్నారు. ఈ విషయం ఏసీపీ ని అడగగా కేసు లేదని చెప్పాడని తెలిపారు. న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటామని బాధితుడికి ధైర్యం కల్పిస్తూ నిందితున్ని వెంటనే అరెస్టు చేయాలని, లేకుంటే అరెస్టు చేసినంత వరకు పోరాడుతామని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, హత్యాయత్నం కింద ఐపిసి 37 కింద జీవో ఎంఎస్ 121 ప్రకారం లక్ష రూపాయలు ఇస్తూ దాడి చేసిన ప్రేరేపించిన వ్యక్తికి 14 సంవత్సరాల జైలు శిక్ష విధించాలని, లేదా భూఆక్రమణ కేసు కింద ఐపిసి 441, 448 ప్రకారం ఆర్డీవో తాసిల్దారు సర్వే చేసి భూముల్ని వెనక్కి ఇప్పించి దళితుడికి స్వాధీన పరచాలన్నారు. లేకుంటే దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.


మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

అన్వేష్‌రెడ్డిని సన్మానించిన నాయకులు


మోపాల్: అన్వేష్ రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యేలు


ఆర్మూర్ : బొకే అందజేస్తున్న నాయకులు


బాల్కొండ: సన్మానిస్తున్న నాయకులు

- బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-విలేకరులు

ఆర్మూర్ : హైదరాబాదులో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అన్వేష్ రెడ్డిని సోమవారం పూలమాల శాలువాతో సన్మానించినట్టు మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నర్సారెడ్డి, శాల ప్రసాద్, మోర్తాడ్ మాజీ ఉపసర్పంచ్ గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: తెలంగాణా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా సోమవారం హైదరాబాద్‌లో పదవి బాధ్యతలు చేపట్టిన సుంకెట అన్వేష్ రెడ్డిని మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అన్వేష్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ.. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి తక్కురు దేవేందర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భువనగిరి భాస్కర్, ఎస్టీ సెల్ నాయకులు రాములు నాయక్, నాయకులు చింతకుంట శ్రీనివాస్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ముప్కాల్: తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా రాష్ట్ర కిసాన్ ఖేత్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి చరవాణి ద్వారా అన్వేష్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ముప్కాల్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ముప్కాల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మగ్గిడి ముత్యం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముస్కు మోహన్ రెడ్డి, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం చిన్నారెడ్డి, జెడి చందా రవి రెడ్డి, జక్కు రాజేశ్వర్, జక్కు గంగాధర్, ఏటెం మహేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

జక్రాన్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కోపరేషన్ చైర్మన్‌గా అన్వేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండల పల్లి కాంగ్రెస్ నాయకులు శాలువా, పూల బొకేలతో సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సొప్పరి వినోద్, మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ గడ్డం గంగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ గన్నా లక్ష్మణ్, జేడి మల్లేష్, రెక్కల సురేష్, జితేందర్ నాయక్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మోపాల్: తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్‌గా రాష్ట్ర కిసాన్ ఖేత్ కాంగ్రెస్ అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి బాధ్యతలు స్వీకరిం చడంతో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ యాదగిరి, మండల్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బున్నే రవి, అమ్రాబాద్ రవి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.

బాల్కొండ: తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా సుంకేట అన్వేష్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హైదరాబాదులోని ప్రధాన కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ బాల్కొండ మండల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సయ్యద్ యూనుస్, కుందారపు శ్రీనివాస్, అన్వర్, పురుషోత్తం, సతీష్, విక్కీ, సునీల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: తెలంగాణ రాష్ట్ర విత్తనాభివద్ధి సంస్థ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన నడుకుడ అన్వేష్ రెడ్డిని హైదరాబాద్‌లో రూరల్ శాసనసభ్యులు డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి

స్వీపర్‌కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో స్వీపర్‌గా పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. స్వీపర్‌గా దరఖాస్తు చేసుకునేవారు ఏడవ తరగతి చదువుకున్న మహిళ అభ్యర్థులు ఈనెల 20న సాయంత్రం నాలుగు గంటల లోపు కస్తూరిబా పాఠశాలకు వచ్చి దరఖాస్తు సమర్పించాలని తెలియజేశారు.

వారహిదేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కోటగల్లి బంగారు మైసమ్మ ఆలయంలో గత తొమ్మిది రోజులుగా వారహి అమ్మ వారి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభావంగా నిర్వహించారు. చివరి రోజు వారహి అమ్మవారి అభిషేకం, అర్చన, హారతి, పూర్ణాహుతి కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా చేతుల మీదగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతు ఆషాడ మాసంలో కోటగల్లీలోని వారహి అమ్మ వారి నావరాత్రి ఉత్సావాలు నిర్వహిస్తున్న చింతకాయల రాజేందర్, కమిటీ సభ్యుల కు శుభాకాంక్షలు తెలిపారు. నిజామాబాద్ నగర ప్రజలందరు సుఖ సంతోషాలతో అష్టఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మ వారికీ మొక్కలు చెల్లించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంతరెడ్డి దేవేందర్,ఆలయ కమిటీ కన్వీనర్ ధర్మాపురి, కార్తీక్, హరీష్ రెడ్డి, సుగంధం హరీష్, భాస్కర్, సతీష్, ఆనంద్, రాకేష్, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పెద్ది సూరి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 14న నిర్వహించిన రాష్ట్ర ప్లీనరీ సమావేశంలో నిజామాబాద్ జిల్లా కార్యదర్శి పెద్ది సూరిని యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పెద్ది సూరి మాట్లాడుతూ.. నిరంతరం విద్యారంగ సమస్యల పట్ల, ప్రజా సంఘ క్రమశిక్షణ పాటిస్తూ నియమ నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు ఎల్లవేళలా రాష్ట్ర కమిటీ ప్రాతినిధ్యం ఇస్తుందని పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో పని చేస్తూ రాష్ట్ర కమిటీ తనపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటూ రాష్ట్రస్థాయి నుండి దేశ స్థాయికి ఎదిగే కార్యకర్తలని తయారు చేసే విధంగా ఉద్యమ రూపకల్పన ఉంటుందని తెలియజేశారు. నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రైవేట్, మోనో కార్పొరేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను ఎండ కట్టేందుకు కృషి చేస్తానని తెలియజేశారు.

కేసును ఎత్తివేయలి

- రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

బహుజన లెఫ్ట్ పార్టీ- బిఎల్‌పి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బహుజన లెఫ్ట్ ఫ్రంట్-బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్‌పై కేసును ఎత్తివేయాలని బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ అన్నారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జూన్ 27న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మూడవ పోలిస్ స్టేషన్ పరిధిలోనే టైలర్ వృత్తి చేసే లంకె లక్ష్మీ అనే మహిళా తన సమస్య చెప్పుకోవాలని ఫోన్ చేస్తే దండి వెంకట్‌తోపాటు ఆయన భార్య బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలైన సబ్బని లత వెళ్లారన్నారు. దండి వెంకట్ వెళ్లిన ఐదునిమిషాలకు ఆయన భార్య వెళ్లారని తెలిపారు. ఈలోపు అక్కడ వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు మూడవ పోలిస్ స్టేషన్ ఎస్ఐ, సిఐలు దండి వెంకట్‌ను ఆయన భార్య సబ్బని లత, ఆయన కొడుకు ముందే అరెస్టు చేసి కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ బెయిల్ ఇచ్చారని తెలిపారు. ఈ విషయాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారని, హైకోర్టు సెక్షన్ 3,4లను తొలగించారని తెలిపారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు నేరుగా వారి ఇండ్ల వద్దకే వెళ్లాల్సి ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో గాదగోని రవి ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి, నూనె వెంకటస్వామి రాష్ట్ర కన్వీనర్ బిఎల్ఎఫ్ కె.పర్వతాలు బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మారోజు సునీల్ కుమార్, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-భీంగల్

పట్టణ కేంద్రానికి చెందిన శెవ్వ స్వప్న ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఎమ్మెల్యే వెంట మండల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బహుమతులు అందజేత

నవతెలంగాణ-ముప్కాల్

'భారత్ పెట్రోలియం సంస్థ' ఆధ్వర్యంలో 'స్వచ్ఛత పక్వాడ్-2024' జులై 1 నుంచి 15 వరకు పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని భారత్ పెట్రోలియం సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో 'స్వచ్ఛత పక్వాడ్- 2024' కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో భారత్ పెట్రోలియం సంస్థ ప్రతినిధులు ఉదయ్ కిరణ్, మునాపతి బన్ని, డి.శ్రీనివాస్, క్రాంతి కుమార్, ఎ.శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందజేత

ఏజిపి గౌసుద్దీన్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-బోధన్


గౌసుద్దీన్‌ను సన్మానిస్తున్న నాయకులు

బోధన్ పట్టణానికి చెందిన న్యాయవాది గౌసుద్దీన్‌కు ప్రభుత్వ అదనపు ప్లీడర్‌గా నియమితులైన సందర్భంగా సోమవారం కాంగ్రెస్ నాయకులు ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్, చిరంజీవి, మాజీ ఎంపిటిసి రమేష్, సాయికృష్ణ, ఇమ్రాన్, నాసిర్, దినేష్, మారయ్య, సాహిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటండి

- నాటిన మొక్కలు సంరక్షించాలని అధికారుల సూచన

నవతెలంగాణ-ఎడపల్లి

ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఐదు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మంగళ్‌పహాడ్ గ్రామంలో ఉపాధిహామీ కింద నాటిన వివిధ రకాల మొక్కలను పంపిణీ చేశారు. ఉపాధిహామీ కింద నాటిన గులాబీ, పత్తిరి, గన్నెర, జామ, వేప, కరివేపాకు, రామ లక్ష్మణ్ లాంటి తదితర మొక్కలను గ్రామ మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్ (కారోబార్) పద్మావతి, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ బండ మనోహర్, గరిగింట్ల శ్రీనివాస్, కుంట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చినహామీల అమలుకు ఉద్యమిద్దాం

- సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలుకై ఉద్యమించాలని సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త పెన్షన్లు, ఇళ్ళు, ఇళ్ల స్థలాలు అర్హులైన పేదలందరికి ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇతర వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలుకై ప్రజలందరూ పెద్దఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసిందని, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడు



మాట్లాడుతున్న సిపిఐ (ఎంఎల్) నాయకులు

నెలలు పూర్తికావొస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలని, ఇంటి స్థలం లేనివారికి ఇంటి స్థలాన్ని, గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ పెన్షన్లను ఇవ్వాలని, బీడీ కార్మికులకు కటాఫ్ డేటును తొలగించి, రూ.4వేల పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని అన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయలను ఏకకాలంలో రద్దు చేసి, కొత్త రుణాలను ఇవ్వాలని, రైతు భరోసాకు 20 ఎకరాలలోపు ఉన్న వారిని ఎంపిక చేసి, పది ఎకరాల వరకు రైతు భరోసా అందించాలని, కౌలు రైతుల గుర్తింపునకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని, ధరణి సమస్యలను పరిష్కరించాలని, వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన రూ.12000 వెంటనే అమలు చేసి, జీవన వ్యయానికి అనుగుణంగా పెంచాలని, స్కాలర్షిప్లను ఫీజు, రియంబర్స్మెంట్స్, ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగ ఖాళీలపై శ్వేత పత్రం ప్రకటించి, జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని తదితర డిమాండ్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాలలో ప్రదర్శనలు, ధర్నాలను చేపట్టనున్నట్టు తెలిపారు. బోధన్ పట్టణంలో 22న మహాలక్ష్మి మందిర్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ, ధర్నా కార్యక్రమం ఉంటుందని, దీనికి అన్నివర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

పోలీసుల ఆధ్వర్యంలో వనమహోత్సవం


మొక్కలు నాటుతున్న ఎస్ఐ నాగనాథ్

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని మందర్నా గ్రామంలో బోధన్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పల్లెప్రకృతి వనంలో ఎస్ఐ నాగనాథ్ ఆధ్వర్యంలో పోలీసులు సుమారు 200 వరకు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సై నాగనాథ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ చేపట్టాలని, ప్రతి గ్రామంలో మొక్కలు నాటి వన సంరక్షణ చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

డిప్యూటీ ఎమ్మార్వోను అరెస్టు చేయాలి

- ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట రాములు


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ తెడ్డు ప్రశాంత్ ఆత్మహత్యకు కారణమైన డిప్యూటీ ఎమ్మార్వోను అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట రాములు అన్నారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దళిత ఉద్యోగిని ప్రశాంత్ ఆత్మహత్యకు కారణమైన వెంకటేష్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. దళితులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకొని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి, లావణ్య మానస, రాజనర్సు, లక్ష్మీనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రో ఇండస్ట్రీ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-పిట్లం

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీ చైర్మన్‌గా నియామకమైన కాసుల బాల్‌రాజ్ నివాస స్థలం బాన్సువాడలోని ఆయన స్వగృహంలో స్థానిక మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి సోమవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్‌రాజ్ సేవలు కాంగ్రెస్ పార్టీకి దోహదపడాలని, బాన్సువాడ డివిజన్ పరిధిలోని మండలాల ప్రజలకు నిర్విరామంగా కృషి చేయాలని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, చిల్లర్గి సొసైటీ చైర్మన్ శపథంరెడ్డి, సుదర్శన్‌గౌడ్ సాయిలు పాల్గొన్నారు.

జిపి ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి


సమావేశంలో పాల్గొన్న దృశ్యం

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ గ్రామపంచాయతీ ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని మండల ప్రజాప్రతినిధులు కోరారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గత పాలకవర్గం గ్రామసభ, వివిధ పార్టీల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి తీర్మానం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ పాలనలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్‌కు తీర్మానం కాపీని అందజేసి తమరి పాలనలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్, మండల ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో రెండు దరఖాస్తులు

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెండు ఫిర్యాదులు వచ్చినట్లు తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రానికి చెందిన గైని సాయవ్వకు చెందిన భూమి గ్రామ కంఠంలోకి మారినందున ఆ భూమిని వ్యవసాయ సాగు భూమిగా ధరణిలో మార్చాలని కోరినట్లు ఆయన తెలిపారు. కాగా మండలంలోని చిన్నకొడప్‌గల్ గ్రామానికి చెందిన వడ్ల సాయవ్వ ఇంటి విద్యుత్ గృహజ్యోతి పథకంలో జీరో బిల్లు రావడం లేదని అర్జీ పెట్టుకున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల మండల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రం

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-ఎడపల్లి


చెత్త తొలగిస్తున్న సిబ్బంది

ఎడపల్లి మండల కేంద్రంలోని 12వ వార్డు నయాబాది ప్రాంతంలో అధికారులు పరిసరాలను పరిశుభ్రం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో సోమవారం నవతెలంగాణ దినపత్రికలో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది అప్రమత్తమై చెత్తాచెదారాన్ని ట్రాక్టర్లలో నింపి డంపింగ్ యార్డ్‌కు తరలించారు. ఎడపల్లి గ్రామంలోని వీధుల గుండా ఉన్న చెత్త చెదారాన్ని సైతం ఎప్పటికప్పుడు తరలిస్తున్నామని గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది తెలిపారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద గోడ ప్రతుల విడుదల


గోడ ప్రతులను విడుదల చేస్తున్న ముదిరాజులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ముదిరాజులు సోమవారం గోడప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిరాజులను బీసీ డీ నుంచి ఏలోకి మార్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు మంజూరు చేయాలని, చెరువులలో తమకు వచ్చే హక్కులను పూర్తిగా కల్పించాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మండలాధ్యక్షులు గంపల వెంకన్న, ప్రధాన కార్యదర్శి సత్య బోయిన నారాయణ, ముదిరాజ్ మండల కార్యవర్గ సభ్యులు నారాయణ, సిహెచ్.బాలయ్య, కృష్ణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సంజయ్ తలారే

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఉమ్మడి మండలంలోని డోంగ్లి మండలం లింబూర్ గ్రామవాసి సంజయ్ తలారే యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. విద్యార్థుల సమస్యలే తన సమస్యలుగా భావించి ఎన్నో ఉద్యమాలు చేసి సుమారు 12 సంవత్సరాల సుదీర్ఘమైన అనుభవంతో పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదిగారని పలువురు పేర్కొన్నారు.

అన్వేష్ రెడ్డి ప్రమాణస్వీకారంలో హాజరైన నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్

రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అన్వేష్‌రెడ్డిని కామారెడ్డి జిల్లా సేవదళ్ అధ్యక్షుడు బాంబోతుల లింగాగౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొంబోతుల లింగాగౌడ్, జిల్లా యస్‌సి సెల్ అధ్యక్షులు మద్దెల భాగయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సంపత్‌గౌడ్, సదాశివనగర్ యూత్ మండలాధ్యక్షులు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

వీడీసీపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం షాపులు టెండర్లు చేస్తున్నారని జంగంపల్లి గ్రామస్తులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గతంలో 20 లక్షలకు పైగా మద్యం షాపులు టెండర్లు వేశారని, అక్రమ మొరం తవ్వకాలు చేశారని గ్రామంలో అక్రమ వ్యాపారాలు జరుగుతున్నా ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ మద్యం అమ్మకాలు, మొరం తవ్వకాలను అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రశాంత్ మృతికి నివాళి

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలో రెవెన్యూ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న తెడ్డు ప్రశాంత్ రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన మృతికి సంతాపంగా సదాశివనగర్ రెవిన్యూ సిబ్బంది కార్యాలయం ముందు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కీటక జనిత వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని సులేమాన్‌నగర్ ఉర్దూ మీడియం పాఠశాలను ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, దోమల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. స్కూల్ ఆవరణలో పరిసరాలు శుభ్రంగా ఉండాలని తెలియజేశారు. యాదగర్‌పూర్ గ్రామంలో గ్రామ సచివాలయం


అవగాహన కల్పిస్తున్న అధికారులు

నందు నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని ప్రజలకు సీజనల్ వ్యాధులు, జాతీయ కీటక జనిత వ్యాధుల గురించి పూర్తిగా అవగాహనా కల్పించారు. ప్రజలు వారి వారి ఇంటి పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని అన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని తెలియజేశారు. నీటి ద్వారా వచ్చే వ్యాధుల నుంచి ఎలా రక్షించుకోవాలో తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి, స్థానిక ఆరోగ్య కార్యకర్తలు అనంత లక్ష్మి, సవిత, ఎం.ఎల్.ఎచ్.పి దీక్షిత, ఆశా లక్ష్మి పాల్గొన్నారు.

దేశ ఆర్థిక పరిపుష్టికి రైతులే జీవనాధారం

- జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత పాపారావు

నవతెలంగాణ-ఎడపల్లి

దేశ ఆర్థిక పరిపుష్టికి రైతన్నలే జీవనాధారమని జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత కరటూరి పాపారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బాలికల తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాడిపంటల తీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాల్య దశ నుంచి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలన్నారు. వ్యవసాయంలో సేంద్రీయ పద్ధతుల ద్వారా వరి పంట పండిస్తే ఆరోగ్యానికి మంచి ఫలితాలు ఉంటాయన్నారు. సాంకేతిక పద్ధతుల ద్వారా సేంద్రియ వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు వస్తాయని వివరించారు. ఎరువులను అధికంగా వాడడంతో ఆహారంలో కల్తీ ఏర్పడి జబ్బులు వస్తున్నాయన్నారు. అమూల్ డైరీ సంస్థలో పనిచేసిన విశ్రాంత ఉద్యోగి వివేకానందరెడ్డి మాట్లాడుతూ.. పాలలో కల్తీ లేకుండా చూడాలని అలాంటి వాటిని వాడాలని సూచించారు. పాలు వినియోగం ఇంట్లో భాగమైనందున కల్తీ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్


మాట్లాడుతున్న ఉత్తమ రైతు అవార్డు గ్రహీత పాపారావు

సుహాసినిరెడ్డి, జైతాపూర్ సింగిల్ విండో అధ్యక్షుడు సత్యనారాయణ చౌదరి, ఎల్లయ్య యాదవ్, అనూష, దీప్తి ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు.

పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ రాజేశ్వర్

నవతెలంగాణ-ఎడపల్లి

గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే ఎలాంటి రోగాలు దరిచేరవని ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ పర్యవేక్షకులు రాజేశ్వర్ అన్నారు. సోమవారం మండలంలోని జానకంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల బాలబాలికలకు అవగాహనా సదస్సును నిర్వహించారు. పలువురు వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రాజేశ్వర్ మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభమైనా.. సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో వేడి చేసిన వంటలు మాత్రమే భోజనం చేయాలన్నారు. చేతులు కాళ్లు శుభ్రంగా కడుక్కొని ఉండాలన్నారు. డెంగ్యూ మలేరియా లాంటి భయంకరమైన వ్యాధుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పాఠశాల బాలబాలికలు భోజనం చేసే ముందు చేతులను ఒకటికి రెండుసార్లు శుభ్రంగా కడుక్కోవాలన్నారు. బాలబాలికలు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై పూర్తి దృష్టి సారిస్తారని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్.పి, పావని, సూపర్వైజర్ నాగరాజ్, ఏఎన్ఎంలు గంగామణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్‌లో ఆరోగ్య శిబిరం

- పలువురి రక్తనమూనాల సేకరణ


హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్న వైద్యాధికారి హిమబిందు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలో సోమవారం జ్వరాలతో బాధపడుతున్న వారి ఇంటింటికి వెళ్లి పలువురు రక్తనమూనాలను సేకరించినట్టు మండల వైద్యాధికారి హిమబిందు తెలిపారు. గత 15 రోజులుగా మండల కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది ఆశావర్కర్లతో జ్వరాలతో బాధపడుతున్న వారి వివరాలను సేకరించాలని ఇంటింటా సర్వే నిర్వహించారు. జిల్లా అధికారుల ఆదేశానుసారం సర్వేలో భాగంగా మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం భవనంలో హెల్త్ క్యాంపు నిర్వహించి పలువురి రక్తనమూనాలను సేకరించామని తెలిపారు. జ్వరాలు వస్తే వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని, మెరుగైన వైద్యం అందిస్తామని వైద్యాధికారి హిమబిందు వారికి సూచించారు. మురికి కాల్వలో చెత్త చెదారం పేరుకుపోకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారి రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్, వైద్య సిబ్బంది యాదగిరి, చంద్రకళ, సుభాష్, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, ఆశావర్కర్లు తదితరులున్నారు.

రెండున్నరేండ్ల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

- సిడిపిఓ ఆధ్వర్యంలో అమ్మ మాట-అంగన్‌వాడీ బాట ర్యాలీ


ర్యాలీలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-మద్నూర్

రెండున్నరేండ్ల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసిడిఎస్ మద్నూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ సునంద అన్నారు. మండల కేంద్రంలో సోమవారం అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల కంటే అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ చిన్నారులకు మంచి చదువులు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాల అభ్యుదయ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు కవిత, వినోద, కొమరవ్వ, నసీమా బేగం, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం స్వప్న, ఆశావర్కర్లు, అంగన్వాడీ పిల్లలు, అభ్యుదయ పాఠశాలల పిల్లలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
మంగళవారం | జులై 16, 2024 | www.navatelangana.com

స్కాలర్స్ పాఠశాలలో బోనాల సంబరాలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని స్కాలర్స్ ఒలంపియాడ్ పాఠశాలలో సోమవారం బోనాల సంబరాలు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాంప్రదాయ వేషధారణతో విద్యార్థులు చేసిన నృత్యాలతో సంబరాలు అంబరాన్ని అంటాయి. బోనమెత్తి సమీపంలో ఉన్న దేవాలయంలో అమ్మవారికి బోనం సమర్పించారు. విద్యార్థులకు బోనాల చరిత్రను ప్రాముఖ్యతను వివరించినట్టు పాఠశాల కరస్పాండెంట్ తాళ్ల వేణు, ప్రిన్సిపల్ గుమ్ముల ఓ డ్డెన్న తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సహస్ర, అనిత పాల్గొన్నారు.



పట్టణంలో ఇంటి అక్రమ రిజిస్ట్రేషన్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణం లోని హౌసింగ్ బోర్డు లో 133.33 స్క్వేర్ ఫీట్‌లో గల ఇంటి నంబర్ 1-20-7 (క్యూనెం.173)ని ఈనెల 8 న డాక్యుమెంట్ నంబర్ 4954/2024తో సాత్పుతే గిర్మాజి శ్రీకాంత్ పైన సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు లో రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది. కానీ మూడు అంతస్తుల గల దాదాపు 2700 చదరపు అడుగులతో నిర్మించి ఉన్న ఈ ఇంటిని కేవలం 504 చదరపు అడుగుల్లో ఉన్నట్టు ఇంటి నక్ష సృష్టించి గుట్టు చప్పుడు కాకుండా ఇంటి యజమాని, అధికారులు కుమ్మక్కు అయి రిజిస్ట్రేషన్ తతంగం ముగించడం గమనార్హం. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాల్సిన అధికారులు ఇలా తప్పుడు రిజిస్ట్రేషన్ చేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా ఇట్టి ఇంటిని అమ్మిన వ్యక్తి కొన్న వ్యక్తిపై ఈ మధ్యనే స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి ఉండటం కొసమెరుపు

న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం

- ఎమ్మార్పీఎస్, రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా, ర్యాలీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నందిపేట మండలం తల్వేద గ్రామానికి చెందిన బొమ్మెన పెద్ద పెద్దన్న పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, న్యాయం జరిగేంత వరకు పోరాటం తప్పదని నిజామాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సుధాకర్ అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం నుండి నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వరకు నిజామాబాద్ జిల్లా ఎంఆర్పీఎస్, రైతు పోలీస్ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం తల్వేద గ్రామం నివాసితుడైన బొమ్మెన పెద్ద పెద్దన్న అనే రైతు మాదిగ కులానికి చెందిన వ్యక్తి పొలంకు వెళ్లే దారి విషయంలో గొడవకోసం కొన్ని సంవత్సరాలుగా పొలం లోంచి రోడ్డు వేసి, రోడ్డు వెడల్పు చేసి ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. పోలీసు స్టేషన్‌లో కంప్లయింట్ ఇస్తే పట్టించుకోలేదని, న్యాయం కోసం కోర్టును ఆశ్రయించాడని అన్నారు. అయితే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, కానీ చార్జ్ షీట్ చేయకుండా వదిలేశారని అన్నారు. కొన్ని రోజుల క్రితం బొమ్మన పెద్దన్న పొలంలో ఉన్న బోరు బావిలో 25.6.2024న రాళ్ళు వేసి, పంట వేయనియకుండా మానసికంగా ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఈవిషయమై పోలీసులను సంప్రదించినా కానీ జీరో ఎఫ్ఐఆర్ చేసి వాళ్ళని మళ్లీ వదిలేశారన్నారు. ఇప్పుడు అవుల్దపురం సాయిరెడ్డి అనే వ్యక్తి ప్రోత్సాహంతో నలుగురు కురుమ కులానికి చెందిన వ్యక్తులు బొమ్మెన పెద్దపెద్దన్న ను 05.7.2024 హత్య చేయడానికి ప్రయత్నించారని తెలియజేశారు. దీంతో బొమ్మన పెద్ద పెద్దన్నకు పక్కటెముకలు 9 చోట్ల వెన్నుముక రెండు చోట్ల విరిగి చికిత్స పొందుతున్నాడని తెలిపారు. పోలీసులకు కంప్లయింట్ చేయగా పోలీసులు అటెంటు మర్డర్ కింద నలుగురిపై కేసు నమోదు చేశారని అన్నారు. కానీ ఈ హత్య యత్నానికి కారణమైన అవుల్దపురం సాయా రెడ్డి పేరు చెపితే, ఆయన పేరు తీసుకోలేదని దీంతో 07-07-2024 రోజున ఏసీపి విచారణ కొరకు తల్వేద గ్రామానికి వచ్చారన్నారు. దీనికి కారణం సాయ రెడ్డి అని చెబితే ఆయన పేరు చెప్పకు అని అందరి ముందు బెదిరించాడని అన్నారు. రికార్డు స్టేట్మెంట్ చేయగా అయన పేరు చెప్తే కట్ చేశారని తెలిపారు. కావున ఈ దాడి కి కారణమైన ఆవుల్దపురం సాయరెడ్డిపై కేసు నమోదు చేయాలని కోరారు. నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్‌కు ఘటనపై పూర్తిగా వివరించామన్నారు. ఇప్పటికైనా పోలీసులు తమ భర్తను హత్య చేయాలని చూసిన వారిని కఠినంగా శిక్షించాలని భార్య డిమాండ్ చేసింది. నిందితులను పట్టుకొని జైల్లో వేయాలని పోలీస్ కమిషనర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులతో పాటు ఎంఆర్పిఎస్ నాయకులు, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నినాదాలు చేసస్తున్న నాయకులు

కార్యదర్శిపై చర్యకు నెలకొన్న ఉత్కంఠ

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలో గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి సల్లగంటి నర్సయ్య 2022-23 సంవత్సరంలో నూతన భవన నిర్మాణాలకు అక్రమ అనుమతులు, పన్నుల దుర్వినియోగం చేశాడని మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ వసీం డిపిఓకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయమై డిపిఓ స్పందిస్తూ విచారణకు ఆదేశించారు. ఈ మేరకు మే నెల 24న డిఎల్పిఓ శివకృష్ణ బాల్కొండ గ్రామపంచాయతీలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుడు అబ్దుల్ వసీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామ పంచాయతీలో 2022-23 సంవత్సరంలో జరిగిన భవన నిర్మాణాల అనుమతుల రికార్డులను డిఎల్ పిఓ పరిశీలించారు. ఈ విచారణపై డిఎల్పిఓను వివరణ కోరగా విచారణ పూర్తి చేశామని డిపిఓకు నివేదిక పంపించామని తెలిపారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న కార్యదర్శిపై చర్య ఎలా ఉండబోతుందోనని గ్రామంలో ఉత్కంఠ నెలకొంది.

శ్రీ గాండ్ల పట్టణ సంఘం ఆధ్వర్యంలో బోనాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

శ్రీ గాండ్ల పట్టణ సంఘం ఆధ్వర్యంలో బోనాలను సోమవారం నిర్వహించారు. పెద్దపోచ్చమ్మ మందిరం వరకు డప్పు చప్పులతో పోతురాజుల విన్యాసాలతో ఆనందోత్సాహాలతో బోనం తీశారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడం అభినందనీయం

- బదిలీపై వేస్తున్న ప్రిన్సిపాల్ సంగీతకు సన్మానం



ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పాఠశాలలో గత 6 ఆరేళ్ళుగా ప్రిన్సిపాల్, జిల్లా కొ- ఆర్డినేటర్ గా అత్యున్నత సేవలు అందించారని, ఇదే కాకుండా గత 14 ఏళ్ళుగా ఉపాధ్యాయురాలిగా ఉత్తమ సేవలందించిన అధ్యాపకురాలు విక్టోరియా లకు సోమవారం డిచ్ పల్లి మండలంలోని దర్మారం (బీ) గ్రామంలోని టీజీ ఎస్‌డబ్ల్యూఆర్ ఎస్ఐసిఈఓలలో విడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం పూలమలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా టీజీ పిఎం జిల్లా అధ్యక్షులు నక్క రాజేందర్మ పలువురు మాట్లాడుతూ.. పిల్లల జీవితాలలో చదువుల వెలుగులు నింపిన గురువులు బదిలీ పై వెళుతున్న సందర్భంగా తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా తరపున వీడ్కోలు తెలుపు తున్నాట్లు పేర్కొన్నారు . ప్రతి ఏటా పరీక్షల్లో గురుకుల విద్యార్థుల ఉత్తీర్ణతపై ప్రత్యేక దృష్టి సారించారని, అన్నారు. విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేసినట్లు వివరించారు. ఉద్యోగులకు బదిలీలు సహజమని, ఇక్కడ విద్యార్థులకు ఉత్తములుగా తిర్చి దిద్దినట్లు వెళ్లినచోట కూడా కృషి చేస్తారని అశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమం లో టీజీ పిఎ జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎర్ర గంగ నర్సయ్య, మొట్టల దీపక్, బుస బాలరాజ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీర్ల పండగ

నవతెలంగాణ-ఏర్గట్ల

కులమతాలకు అతీతంగా, మతసామరస్యతతో మొహరం మాసంలో జరుపుకునే పీర్ల పండగను మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పొద్దున సవార్లలో భాగంగా నాలె హైదర్, మొగులాలి , హుస్సేన్ , కొమిరేలన్న పీర్లను భక్తిశ్రద్ధలతో ఊరేగించారు.ఇందులో ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



పీర్లను ఊరేగిస్తున్న గ్రామస్తులు

గుర్తింపు లేని పాఠశాలకు షోకాజ్ నోటీస్

నవతెలంగాణ- బాల్కొండ

మండల పరిధిలోని కిసాన్ నగర్ గ్రామంలో గల సెయింట్ ఈఏఎస్ ప్రైవేట్ పాఠశాలకు సోమవారం మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ షోకాజ్ నోటీస్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఈ ప్రైవేట్ పాఠశాల ఇనిస్టిట్యూషన్ నర్సరీ సెక్షన్లను అనుమతి లేకుండా నడుపుతోందని, సోమవారం నుంచి నిర్ణీత వ్యవధిలోగా నర్సరీ విభాగాలకు గుర్తింపు పొందాలని నోటీసులో పేర్కొన్నారు. లేనిపక్షంలో పాఠశాలపై చర్య తీసుకుంటామని ఈ ప్రైవేట్ విద్య సంస్థను ఎంఈఓ హెచ్చరించారు.

మాజీ ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం



మాజీప్రజాప్రతినిధులను సన్మానించిన పిప్రి జీపి ఉద్యోగులు, సిబంది

నవతెలంగాణ-భీమ్‌గల్ రూరల్

భీమ్‌గల్ మండలం పిప్రి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం మాజీ ప్రజా ప్రతినిధులను సన్మానించారు. ఇటీవల పదవి కాలం ముగిసిన ప్రజాప్రతినిధులైన ఎంపీటీసీ అరిగేల సరిత, అరిగేల స్వామి, సర్పంచ్ ఎస్పీ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ తాంశ రాజేశ్వర్‌తో పాటు కార్యదర్శి శేఖర్, కారోబార్ ముత్తన్నను సన్మానించారు. ప్రజా ప్రతినిధులను శాలువా,పూల మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ..ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవులు ఉన్నా.. లేకున్నా.. ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు నిరోషా, విశాల, ఆశా కార్యకర్త లావణ్య అంగన్వాడీ టీచర్ సోని, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గంగస్వామి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- డిప్యూటీ డి ఎంహెచ్ఓ డాక్టర్ రమేష్

నవతెలంగాణ-ఆర్మూర్

ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రమేష్ అన్నారు పట్టణంలోని రాంమందిర్ బాయ్స్ హైస్కూల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మలేరియా, ఫైయిలెరియా, డేంగీ, చికెన్ గున్యా, జేఫనిస్ ఎన్ సెఫలైటిస్ వంటి వ్యాధులతో వానకాలంలో ముప్పు పొంచిఉందన్నారు. ఏవిదంగా దోమలు వృద్ధి చెందుతాయి ఏ టైం లో అవి మనుష లను కుడుతాయో తెలిపారు. ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దోమల సృష్టికి కారణమయ్యే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, పూల కుండీలు, పాత టైర్లలో నీరునిల్వలేకుండా శుభ్రం చేయాలని, ఇళ్లలోని డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన నీటిని తొలగించి శుభ్రం చేయాలని అన్నారు. తీవ్రమై వైరల్ ఇన్ఫెక్షన్ వల్ల అధిక జ్వరంతో మొదలై ఇబ్బందిని పెంచుతుందని, తలనొప్పి, శరీర నొప్పులు, దద్దుర్లు, కీళ్ల నొప్పులు వస్తాయని అన్నారు. పట్టణంలో రంగాచారి నగర్, అరుంధతి నగర్లలో ఇంటింటి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధా నో ఉపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, చలం ఉపాధ్యాయులు గద్దె గంగాధర్, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ రమేష్

నేరాలు, చట్టాలపై పోలీసుల కళాజాత

నవతెలంగాణ-ధర్పల్లి

నేటి సమాజంలో నిత్యం జరుగుతున్నా నేరాలు, మోసాలు, హత్యలు, మూఢనమ్మకాలు, మంత్రాలు సిసి కెమెరాల ఆవశ్యకత,తదితర అంశాలపై సోమవారం మండలకేంద్రంలోని మోడల్ పాఠశాలలో విద్యార్థులకు పోలీసుల కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్ఐ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కళాజాత సభ్యుల ద్వారా విద్యార్థులకు కళాబృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని అన్నారు. ఈసందర్భంగా బృందం సభ్యులు యువత గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ మంచి మార్గంలో పయనించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, రోడ్డు నియమాలను పాటించాలని,మహిళల భద్రతకు జిల్లా షి టీమ్ రక్షణ కల్పిస్తుందని, అత్యవసర సమయాల్లో మహిళలు 8712659795 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని తెలిపారు. ఫోన్ పోగొట్టుకుంటే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పుగొట్టుకున్న ఫోన్ ను తిరిగి రికవరీ చేసే అవకాశం ఉందని అన్నారు. గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వీటి ద్వారా నేరాలను అదుపు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఆన్లైన్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలిపారు. ఒకవేళ ఆన్లైన్ మోసం జరిగిన వెంటనే 1930కు సమాచారం అందించి సహాయం పొందాలని సూచించారు. నకిలీ ఏజంట్లు, ఉద్యోగాలు ఇప్పిస్తామంటు ఆశలు చూపిన వారి మాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్ర సాహు,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పొలిసు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-ముప్కాల్

గత 11 సంవత్సరాలుగా వేంపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన లక్ష్మీ నారాయణ బదిలీపై ఇటీవల రాంపూర్ పాఠశాలకు వెళ్లగా సోమవారం పాఠశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ రామకృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ అంజయ్య, మాజీ ఛైర్మన్లు గణేష్, సుమన్, పంచాయతీ సెక్రటరీ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయ

వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి



మొక్కను నాటుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోర్తాడ్

వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మొక్కలు నాటాలని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. మండలంలోని దొన్పాల్ గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా ఆయన పాల్గొని మొక్కలను నాటారు. హరితహారంలో భాగంగా మొక్కలు నాటి వాటి పెరుగుదలకు కృషి చేశామని, ప్రస్తుతం గ్రీన్ కవరేజ్ కు కృషి చేయాలని అన్నారు. తెలంగాణలో మరో రెండు శాతం పెరిగితే మంచి వర్షపాతం నమోదయి గ్లోబల్ వార్మింగ్ కట్టడికి ఆస్కారం ఉందని అన్నారు. మొక్కలు నాటే బాధ్యతను సామాజిక బాధ్యతగా స్వీకరించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు ఎఫ్డిఓ భవాని శంకర్, ఎఫ్ ఆర్ వో రవీందర్, మండల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని బలోపేతం చేయాలి

- దళితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలి
- ఎస్‌జెడబ్ల్యూ హెచ్‌ఆర్‌సి జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్



మాట్లాడుతున్న కొప్పుల విజయ్‌కుమార్

నవతెలంగాణ-నిజామాబాద్

ఎస్సి, ఎస్టీ వర్గాల ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక రక్షణ కల్పించి అన్ని రకాలుగా ఆదుకోవాలని సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం కడప జిల్లా, ఒంటిమిట్ట మండలంలో కదిరి ప్రభాకర్ అనే దళితుడిపైన చిన్నపుగారి గజ్జల వెంకట సుబ్బారెడ్డి అనే వ్యక్తి వేడి నూనె పోసి హత్యా ప్రయత్నం చేయడం చాలా దారుణం అన్నారు. కేవలం వెంకట సుబ్బారెడ్డి వారి హోటల్ బయట బండ పైన కదిరి ప్రభాకర్ పడుకున్నాడని కుల వివక్షతో దాడికి పాల్పడడం ప్రజాస్వామ్య భారత దేశానికి సిగ్గు అని అన్నారు. ఈ విషయమై ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చిన కథనాన్ని చూసి చాలా బాధేసిందన్నారు. దీనిపై తాము జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు దాఖలు చేసి భాధితుడు కదిరి ప్రభాకర్, ఆయన కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామన్నారు. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ 2015-16 నివేదిక ప్రకారం ఎస్సిలపైన దాడుల సంఖ్య పెరిగిందన్నారు. పౌర హక్కుల చట్టం 1955, మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1993, ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989 ప్రకారం ఎస్సి, ఎస్టీ లకు ప్రత్యేక రక్షణ చట్టాలు కల్పించాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని మరింత బలోపేతం చేయాలనీ కోరారు. ఆర్టికల్-21 ప్రకారం దళితులు సమాజంలో ఎటువంటి వివక్షకు గురి కాకుండా జీవించేందుకు రాజ్యాంగ బద్దంగా ప్రభుత్వాలు పని చేయాలన్నారు. ఎస్సి, ఎస్టీలు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్‌కు పంపాలాన్నారు. ఎస్సి ఎస్టీ లపైన ఎటువంటి దాడులు చేసి, ఏ రకంగా ఇబ్బందులకు, వేధింపులకు గురి చేసిన చట్టం ప్రకారం ఎటువంటి ముందస్తు బెయిల్‌కు కూడా అవకాశం లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసి రిమాండ్‌కు పంపాలన్నారు. ఇలాంటి పరిస్థితులపైన భాధితులకు రక్షణ కల్పించేందుకు జాతీయ మానవ హక్కుల కమిషన్ లో కూడా పిటిషన్లు వేసేందుకు సహకారంగా ఉంటామని తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్లు అప్రమత్తంగా ఉండాలి

- సిరికొండ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ చిట్యాల అరవింద్

నవతెలంగాణ-సిరికొండ

ప్రతి ఒక్కరు వ్యక్తిగత, పరిసరాల శుభ్రతను పాటిస్తూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిరికొండ మండల వైద్యాధికారి డాక్టర్ చిట్యాల అరవింద్ అన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో 'సీజనల్ వ్యాధులు- నివారణ చర్యలు' అనే అంశంపైన సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి డాక్టర్ అరవింద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ.. చికిత్సకంటే నివారణ ముఖ్యమని, వ్యక్తిగత, వరిసరాల పరిశుభ్రతను విధిగా పాటిస్తూ వ్యాధుల పట్ల అవగాహనను ఉంటే ఆరోగ్యకరంగా ఉంటామన్నారు. పరిసర ప్రాంతాల్లో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని, లేదంటే నీటిలో దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫంగల్ ఇన్ఫెక్షన్ల నివారణ కోసం కాచివడబోసిన నీటినే తాగాలన్నారు. దోమలు దరిచేరకుండా దోమ నిరోధకాలు, దోమ తెరలు వాడాలని తెలిపారు. దోమకాటు వల్ల మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ మెదడువాపు లాంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదని చిన్నపాటి జ్వరం వచ్చినా ఆసుప్రతికి వెళ్లి వెద్యులను సంప్రదించాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వరిసరాల్లో మురికి నీటి నిల్వలు, వ్యర్థ పదార్థాల వంటివి లేకుండా ఎప్పుడికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని దోమలు, ఈగలు క్రిమి కీటకాల వంటివి నివారిస్తే అంటు వ్యాధుల వ్యాప్తిని అరికట్టగలుతామన్నారు. ఆరోగ్యమే మహాభాగ్య మని ప్రతి పౌరుడు వ్యక్తిగత ఆరోగ్యంపైన చైతన్యమై ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుటకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య, నోడల్ సూపర్ వైజర్ కె. రమేష్, వైద్య సిబ్బంది సబితా, మండొదరి పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ అరవింద్

హొమ్ గార్డు సిబ్బందికి వీడ్కోలు



హోంగార్డును సనానిస్తున్న సిబంంది

నవతెలంగాణ-కంఠేశ్వర్

హోంగార్డు గంగారెడ్డి ఉద్యోగ విరమణ చేయగా పొందారు. సోమవారం ఉద్యోగ విరమణ కార్యక్రమం పోలీస్ కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. వీరికి శాలువాలతో జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ మాట్లాడుతూ.. ఎలాంటి రిమార్కు లేకుండా పదవివిరమణ చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఆయన చేసిన సేవలు ఎంతో గొప్పవని అన్నారు. ఎలాంటి అవసరం వచ్చిన ఎళ్లవేళలా సహాయపడుతామని, కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోళ్లు సందర్భంగా అదనపు డిసిపి (ఎఆర్) శంకర్ నాయక్, రిజర్వు ఇన్‌స్పెక్టర్ (హొమ్ గార్డు విభాగం) హెచ్. సతీష్, హెడ్ కానిస్టేబుల్, గోపాల్ కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

ఆలయ కమిటీ చైర్మన్‌కు సన్మానం


ఆలయ కమిటీ చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-రామారెడ్డి
కామారెడ్డి అయ్యప్ప దేవాలయ కమిటీ చైర్మన్ గాదె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోనే శ్రీనివాసులు మండలంలోని శ్రీ స్వయంభూ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ వారికి శాలువాతో సన్మానించి స్వామివారి జ్ఞాపికను, తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండలాధ్యక్షులు బండి ప్రవీణ్, పెండ్యాల నర్సారెడ్డి, పూజారి గణేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కాయకల్ప బృందం



నవతెలంగాణ-ఎల్లారెడ్డి
ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని హైదరాబాద్ నుండి వచ్చిన కాయకల్ప బృందం అధికారులు సోమవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా రాష్ట్ర మోడల్ అధికారి అమర్ సింగ్, కాయకల్ప నోడల్ ఆఫీసర్ శ్రీకాంత్ రాజు, డాక్టర్ శ్రీదేవి హాస్పిటల్‌లోని వసతులు, పరిశుభ్రత, ప్రత్యేక సేవలను పరిశీలించారు. ప్రత్యక్షంగా రోగులతో మాట్లాడి సేవల గురించి ఆరా తీశారు. సేవలన్నీ సంతృప్తికరంగా ఉన్నాయని, ఎల్లవేళలా రోగులకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్ర మోహన్, లక్ష్మణ్, ఆస్పత్రి నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేం పక్కా లోకల్

- మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యేపోచారం, ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్ వెల్లడి

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకై తాము, ఇక్కడి కార్యకర్తలందరం పక్కా లోకల్ అని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజ్ తెలిపారు. సోమవారం బాన్సువాడ పట్టణంలో ఎస్ఎంబి ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం, అభినందన సభను నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి బాన్సువాడ నియోజకవర్గంలోని 10 మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీఎత్తున తరలివచ్చారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజు పదవి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా బాన్సువాడ పట్టణానికి వచ్చిన సందర్భంగా బాన్సువాడ కొయ్యగుట్ట అమరవీరుల విగ్రహం నుంచి భారీ ఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజుకు స్వాగతం పలకడానికి మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ భాస్కర్‌రెడ్డి భారీ ఎత్తున వాహనాలతో వెళ్లి వారికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బీర్కూర్ చౌరస్తాలో ఉన్న ఎస్ఎంబి ఫంక్షన్‌హాల్‌లో కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళన అభినందన సభకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ డిసిసిబి చైర్మన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గానికి వలస వచ్చిన నాయకుడు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. తాను లేనిపోని కేసులు పెట్టిస్తున్నానని ఆరోపణ చేయడం సరికాదన్నారు. తాను ఎక్కడైనా ఏ పోలీస్ అధికారితోనైనా కేసులు చేయమని ఫోన్ చేసి ఉంటే ఆ విషయం బయట పెట్టాలని ఆయన సవాల్ విసిరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులను కార్యకర్తలను గుండెలో పెట్టుకొని చూస్తానన్నారు. ఏ సమస్య వచ్చినా తనను నేరుగా సంప్రదించాలని సమస్య పరిష్కారమయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

వలసనేత మాటలు వింటే నష్టమే : కాసుల బాలరాజు..

రాష్ట్ర ఆగ్రో సంస్థ చైర్మన్ కాసుల బాలరాజు మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గానికి వలస వచ్చిన నేత మాటలు విని నియోజకవర్గ కొందరు నాయకులు, కార్యకర్తలు తప్పుడు అడుగులు వేస్తున్నారని, మనమందరం కలిసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని బలోపేతం చేద్దామన్నారు. బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీగా స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఉంటారని ఇందులో ఎలాంటి అనుమానం లేదని ఆయన అన్నారు. బాన్సువాడ నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకునేవారు కరువున్న సమయంలో తాను గ్రామగ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో తనకు రాష్ట్ర ఆగ్రోస్ సంస్థ చైర్మన్ పదవిని ప్రకటించడంతో వలస వచ్చిన ఒక నాయకుడు బీఆర్ఎస్ నాయకులతో కలిసి అసెంబ్లీని ముట్టడించారని తెలిపారు. అలాగే రాష్ట్ర మంత్రులను కలిసి తనకు చైర్మన్ పదవి రాకుండా చేసేందుకు కుట్ర పన్నిన నాయకుడి మాటలు నమ్మి కాంగ్రెస్ నాయకులు మోసపోవద్దని ఆయన సూచించారు. బాన్సువాడ నియోజవర్గంలో సహజ సంపదను దోచుకెళ్లడానికి వలస నాయకుడు ఇక్కడ కాంగ్రెస్ పార్టీలో కుట్ర కుతంత్రాల రాజకీయం చేస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

బాన్సువాడ నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా అర్థం చేసుకుని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. 'నా రాజకీయ జీవితం కాంగ్రెస్‌తోనే ప్రారంభమైంది. 1977లో కాంగ్రెస్ కండువా వేసుకొని రాజకీయ జీవితం ప్రారంభించా. 1984 వరకు అందులోనే కొనసాగా. ఎన్టీఆర్ పిలుపు మేరకు తెలుగుదేశంలోకి వెళ్లి 27 ఏళ్లు పనిచేశా. తర్వాత 11 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో పనిచేశా. నా రాజకీయ ప్రస్థానం ఎక్కడ మొదలైందో అక్కడే ముగింపునకు వచ్చిందని' తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందే విధంగా కాంగ్రెస్ కుటుంబం కృషి చేయాలని తెలిపారు. బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో పాత కొత్త అంటూ తేడా చూపకూడదని అందరూ కాంగ్రెస్ కుటుంబమే, కార్యకర్తలకు ఏ అవసరం వచ్చినా ఆదుకుంటారని, పోచారం, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కత్తెర గంగాధర్, సీనియర్ నాయకులు నార్ల రత్నకుమార్, ఖాలెక్, అలీబిన్ అబ్దుల్లా, కాసుల రోహిత్, ఎంపీపీ పాల్యా విఠల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెరిక శ్రీనివాస్, ఎజాజ్, మోహన్ నాయక్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో చేరుతున్న సాయరెడ్డి

కాంగ్రెస్‌లోకి కర్లం సాయరెడ్డి

నవతెలంగాణ-వర్ని
చందూర్ మాజీ సర్పంచ్ కర్లం సాయరెడ్డికి మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సోమవారం బాన్సువాడ పట్టణ కేంద్రంలో కాసుల బాలరాజు ఆగ్రో ఇండస్ట్రీ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవి చేపట్టి మొదటి సారిగా బాన్సువాడకు విచ్చేసిన సందర్భంగా పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి తన అనుచరులను సొంత గూటికి చేరేలా కాంగ్రెస్ పార్టీ కండువాలు వేశారు.

అరెస్టులతో ఉద్యమాన్ని అపలేరు


అజయ్‌కుమార్‌ను అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-జుక్కల్
అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.అజయ్ కుమార్ అన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం సాగుతున్న నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.అజయ్ కుమార్‌ను అరెస్టు చేసి జుక్కల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థి సంఘాల నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని అన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ-సదాశివనగర్
మండలంలోని పలుగ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ఎంపీవో సమక్షంలో సమావేశం నిర్వహించారు. వర్షాకాలం వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నీరు నిలిచిపోకుండా, లీకేజీల మరమ్మతులు, నీరు కలుషితం కాకుండా చూసేందుకు, తాగునీటి నమూనా పరీక్ష, చెత్తను ఖాళీ చేసేందుకు కార్యదర్శులకు ముఖ్యమైన మార్గదర్శకాలు సూచించారు. ప్రతి అంగన్‌వాడీ, సబ్‌సెంటర్ గ్రామ పంచాయతీ మార్కెట్‌ల వంటి ప్రదేశాలలో పరిశుభ్రమైన తాగునీటి సరఫరాను నిర్వహించడం, ప్రతి గ్రామస్థాయిలో యాంటీలార్వా స్ప్రే, ప్రతి మంగళవారం, శుక్రవారాల్లో ఆశాలతో డ్రైడే కార్యకలాపాలు, పెద్ద నీటిబ్లాక్‌ల వద్ద ఆయిల్‌బాల్స్ వాడకం, తక్షణ నివేదిక, జ్వరం కేసులు, పిహెచ్‌సికి రిఫెరల్, ముఖ్యంగా 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో విరేచనాలు సంభవించినట్లయితే వెంటనే నివేదించుచాలని సలహా ఇవ్వాలని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతను కాపాడేందుకు అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ సంతోష్‌కుమార్, డాక్టర్ అస్మా అఫ్రీన్, సి.యచ్.ఓ నాగరాజు, ఎం.పి.ఓ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్‌లో భారీ వర్షం

- జలమయమైన రోడ్లు


చెరువులా తలపిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నసురుల్లాబాద్
బీర్కూర్ మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. బీర్కూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న నాలుగు వరుసల రోడ్డు జలమయమైంది. బాన్సువాడకు వెళ్లే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. భారీ వర్షం కారణంగా రోడ్లపై వరద నీరు వచ్చి చేరడంతో రోడ్డుపై ఉన్న నీళ్లు ఇండ్లల్లోకి నీరు చేరింది. వర్షం ఉధృతికి వ్యవసాయ పిల్ల కాలువలు సక్రమంగా శుభ్రం చేయకపోవడంతో పాటు, పలుచోట్ల నాలాలపై నిర్మాణాలు చేపట్టడంతో వర్షం పడిన ప్రతీసారి ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. పలుచోట్ల రోడ్లకు గండ్లు పడ్డాయి. వర్షం కురిసిందంటే లోతట్టు ప్రాంతాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన దుస్థితి నెలకొందని, రోడ్డు భవనాల శాఖ అధికారులు ఇకనైనా స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

వాగును కబ్జా చేసిన కంపెనీపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-భిక్కనూర్
భిక్కనూర్ పట్టణ శివారులో ఉన్న బోదర వాగును కబ్జా చేసిన ఎం.ఎస్.ఎన్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ శివప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొదర వాగుపై అక్రమంగా నిర్మించిన రెవెన్యూ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని, తహసీల్దార్ స్పందించి ఆక్రమణకు గురైన వాగును, స్థలాన్ని కాపాడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఐ జిల్లా ప్రతినిధి రవీందర్, రాజు, స్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ధోతి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం


మందులు అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-మద్నూర్
మద్నూర్ ఉమ్మడి మండలంలోని డోంగ్లి మండలం పరిధిలోని ధోతీ గ్రామంలో సోమవారం ఆ గ్రామ యువకుల ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ బోధన్ వైద్యుల ద్వారా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కంటి వైద్య ఉచిత శిబిరంలో గ్రామస్తులకు కంటి చికిత్సలు నిర్వహించారు. మోతిబిందు గుర్తించిన వారికి కంటి ఆపరేషన్ చికిత్స నిర్వహించనున్నట్టు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, ధోతీ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కాశీనాథ్ పటేల్, దేవదాస్ పటేల్, మాజీ సర్పంచ్ సోమూర్ సంగ్రాం పటేల్, రచప్ప పటేల్ ,శ్రీకాంత్ పటేల్ , శివరాజ్ పటేల్, హన్మంత్, భాస్కర్ పటేల్, లయన్స్ క్లబ్ ఐ హాస్పిటల్ క్యాంప్ ఇంచార్జ్ హనుమంతరావు పటేల్, సతీష్, సిబ్బంది, గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

ఏయిడ్స్ నియంత్రణ ల్యాబ్ టెక్నీషియన్ కోసం దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-వర్ని
వర్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏయిడ్స్ నియంత్రణ విభాగంలో ల్యాబ్ టెక్నీషియన్-1 భర్తీ చేసేందుకు గానూ అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు వైద్య శాఖ అధికారి తుకారం రాథోడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న నిజామాబాద్ జిల్లా ఆసుపత్రిలోని రూమ్‌నెంబర్ 202లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

- జేఏసీ రాష్ట్ర ప్రతినిధి వేణుగోపాల్



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పెన్షనర్లు

నవతెలంగాణ-కామారెడ్డి
పెన్షనర్ల అపరిష్కృత, దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్టు పెన్షనర్ల జేఏసీ రాష్ట్ర ప్రతినిధి వేణుగోపాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత డిసెంబర్ 23లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఓడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయ, ఉద్యోగ పెన్షనర్ల సమస్యల పట్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించకపోగా సమస్యలను మరింత జటిలం చేయడాన్ని ప్రభుత్వ నిరాశక్తిగా భావిస్తున్నామని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఆ దిశగా ప్రభుత్వం కృషిచేసి పెన్షనర్ల జేఏసిని చర్చలకు ఆహ్వానించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కామారెడ్డి జేఏసీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర పెన్షనర్ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం 11 గంటలకు నిరసన ప్రదర్శన చేపట్టామని, అనంతరం జిల్లా కలెక్టర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశామన్నారు. గతంలో ప్రభుత్వం హామీనిచ్చిన తొమ్మిది ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. జనవరి ఒకటి జూలై 22 నుంచి జనవరి 1, 2024 వరకు నాలుగు డిఏలను చెల్లించాలన్నారు. అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలలో ఈహెచ్ఎస్‌ను అమలు చేయాలని, నగదు రహిత చికిత్సకు అనుమతించాలని, వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేసి పెన్షనర్ల డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.లచ్చయ్య, గంగారెడ్డి, నరసింహారెడ్డి, అంజయ్య రమణ, విజయ్, రామరాజు, శ్రీశైలం, కే శ్రీనివాస్, నాగరాజు శర్మ తదితరులు పాల్గొన్నారు.

మైలారం గ్రామపంచాయతీకి తాళం

- గ్రామంలో పడకేసిన పారిశుధ్యం



తాళం వేసి ఉన్న గ్రామపంచాయతీ

నవతెలంగాణ-నసురుల్లాబాద్
వాతావరణ మార్పులతో తరచూ వర్షాలు కురుస్తుండటంతో గ్రామాల్లో పారిశుధ్యం క్షీణించి దోమలు విజృంభించడంతో విషజ్వరాలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ తరుణంలో గ్రామపంచాయతీకి తాళం వెయ్యడంతో స్థానిక సమస్యలు ఎవరికి చెప్పుకోవాలి అంటూ స్థానిక సీనియర్ నేత మేకల రాములు ఆవేదన వ్యక్తం చేశాడు. నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామ పంచాయతీ కార్యదర్శి పంచాయతీ గదులకు తాళం వేసి గ్రామ సమస్యలను తుంగలో తొక్కుతున్నారని ఆయన అన్నారు. వాతావరణంలో మార్పులు భారీ వర్షాలు పడుతున్నాయి. ఇప్పటివరకు దోమల నివారణ మందు లేదా బ్లీచింగ్ పౌడర్, డ్రైనేజీలు శుభ్రం చేయడం పట్టించుకోవడం లేదని, నసురుల్లాబాద్ ఎంపీడీవో, ఎంపీఓ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో ఉన్న అపరిశుభ్రత దోమల నివారణకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నకిలీ బంగారం విక్రయం

- దేవి జువెల్లర్స్ యజమాని నిర్వాకం


విచారణ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-కామారెడ్డి
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవి జువెల్లర్స్ యజమాని తనకు నకిలీ బంగారం ఉంగరాన్ని విక్రయించాడని భిక్కనూర్ మండలం కంచర్ల గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి పట్టణంలోని జేపీఎన్ రోడ్డులో ఉన్న దేవి జ్యువెలర్స్ యజమాని అయిన సిరిపురం ప్రకాష్ అనే వ్యక్తి తేదీ 14-6-2024 భిక్కనూర్ మండలం కంచర్ల గ్రామానికి చెందిన మట్టి శ్రీకాంత్‌రెడ్డి అనే వ్యక్తికి మూడు గ్రాముల బంగారు ఉంగరాన్ని విక్రయించాడు. అయితే ఆ బంగారు ఉంగరం నాణ్యత తక్కువగా ఉన్నదని అనుమానం మేరకు శ్రీకాంత్‌రెడ్డి ఆ బంగారాన్ని శ్రీరామ గోల్డ్ టెస్టింగ్ సెంటర్, హైదరాబాద్‌లో పరిశీలించగా.. అది ప్యూర్ బంగారం కాదని నిర్ధారించారు. అందుకుగాను దేవీ జ్యువెలర్స్ యజమాని సిరిపురం ప్రకాష్ తనను మోసం చేసినందుకు గాను బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమో దు చేశారు. విచారణ చేపడుతున్నారు.

అభివృద్ధి పనులకు రూ.244 కోట్ల నిధులు అవసరం

- ప్రతిపాదనలు పంపిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఎల్లారెడ్డి
ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు రూ.244 కోట్ల నిధులు కోరుతూ సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు ప్రతిపాదనలు పంపినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సమాచారం అందజేశారు. ఇటీవల ఎల్లారెడ్డి నియో జకవర్గ ప్రభుత్వ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి సేకరించిన సమాచారం ఆధారంగా ఆర్అండ్‌బీ నూతన అంగన్వాడీ భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలలో మరమ్మతులు, రోడ్లు, వంతెనలు తదితర నిర్మాణాలకు పనులు చేపట్టడానికి ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి రూ.244 కోట్లు నిధుల కోరుతూ ప్రతిపాదనలు పంపామని వారు తెలిపారు.

మహ్మద్ షబ్బీర్ అలీకి ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-దోమకొండ
మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయంలో ఈనెల 21వ తేదీన మహంకాళి బోనాల పండుగకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సిద్ధరెడ్డి, జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు సోమవారం ఆహ్వానం పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, సీతారాం మధు, అశబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


పోగొట్టుకున్న ఫోన్ అందజేత

నవతెలంగాణ-సదాశివనగర్
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ ఎస్సై రాజు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సోమవారం అందజేశారు. మండలంలోని పద్మాజివాడి గ్రామానికి చెందిన భూపెల్లి దినేష్ ఫోన్ పోగొట్టుకోవడంతో అతని ఫోన్ దొరకడంతో అందజేశారు.

ప్రజావాణికి ఫిర్యాదులు నిల్

నవతెలంగాణ-లింగంపేట్
మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు రాలేదని తహసీల్దార్ నరేందర్ తెలిపారు. ప్రభుత్వం ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంటకు వరకు కొనసాగిన ప్రజావాణికి ఒక్క ఫిర్యాదు రాలేదన్నారు. ప్రజావాణిలో ఆయా శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

బాల్‌రాజ్‌కు ఆత్మీయ సన్మానం


పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-పోతంగల్
బాన్సువాడ నియోజకవర్గ ఆత్మీయ అభినందన సభ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్‌ను పోతంగల్ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పుప్పాల శంకర్ శుక్రవారం శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందజేసి మర్యాద పూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.